సాక్షి
పశ్చిమగోదావరి

మంగళవారం : 10 : జూన్ : 2025



రేపు క్యాంపస్ డ్రైవ్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరు ప్రభుత్వ ఐటీఐ, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఈనెల 11న క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నారు. 08812-230269లో సంప్రదించవచ్చు.



నేత్రపర్వం.. శ్రీవారి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల: శ్రీవారి క్షేత్రంలో స్వామి వారి గ్రామోత్సవం నేత్రపర్వంగా జరిగింది. శ్రీ నమ్మాళ్వార్ తిరు నక్షత్రాన్ని పురస్కరించుకుని వేడుక నిర్వహించారు.



సప్త ప్రదక్షిణలు ప్రారంభం

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో సప్త సోమవారాల ప్రదక్షిణలు ప్రారంభించినట్టు ఈఓ శ్రీనివాసరావు తెలిపారు.


మహమ్మారి.. మరోసారి!

విస్తరిస్తున్న కోవిడ్

- నమోదవుతున్న పాజిటివ్ కేసులు
- కష్టకాలంలో నాడు కొండంత అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం
- ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 46 కోవిడ్ సెంటర్లు
- బాధితులకు ఉచితంగా వైద్యసేవలు, పౌష్టికాహారం
- 34.79 లక్షల మందికి వ్యాక్సినేషన్
- నాడు కనుచూపు మేరలో కనిపించని విపక్ష నేతలు

కరోనా మహమ్మారికి యావత్తు ప్రపంచమే వణికిపోయింది.. డబ్బు, హోదా, మందీ మార్బలం ఎన్ని ఉన్నా కాపాడలేని పరిస్థితి.. అయినవారి కడసారి చూపు దక్కని దుస్థితి.. రేపటి రోజు గడుస్తుందో?, లేదో ? తెలియని భయానక వాతావరణం.. తాజాగా కోవిడ్ కేసులు నమోదవుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే పలువురు ఈ మహమ్మారి బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో నాటి రోజులు, అప్పట్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కొండంత అండగా నిలిచిన తీరును ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు.





పెనుగొండలో కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది (ఫైల్)

సాక్షి, భీమవరం : 2020 మార్చిలో కరోనా వైరస్ బయటపడటంతో వెంటనే ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తి చెదకుండా లాక్ డౌన్ ప్రకటించి ప్రజలను ఇళ్లకే పరిమితం చేసింది. ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి రాష్ట్రానికి వచ్చే వారికి ఎక్కడి కక్కడ కోవిడ్ నిర్ధారణ పరీక్షలు, డోర్ టూ డోర్ ఫీవర్ సర్వేలు నిర్వహించి 15 రోజులు పాటు కోవిడ్ సెంటర్లు, హోం ఐసోలేషన్‌లో ఉంచేవారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 34 వాహనాల ద్వారా లక్షలాది మందికి కోవిడ్ పరీక్షలు చేశారు. పాజిటివ్ నమోదైతే వెంటనే రెడ్ జోన్ ప్రకటించి.. వారి కుటుంబాలకు అండగా నిలబడింది నాటి ప్రభుత్వం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 55 ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు, 46 కోవిడ్ సెంటర్లలో 25 వేల బెడ్లు సిద్ధం చేసి వైరస్ తీవ్రత అధికంగా ఉన్న వారికి ఉచితంగా వైద్యసేవలు, పౌష్టికాహారాన్ని అందించింది.

కోవిడ్ బాధితులను 108 అంబులెన్స్‌ల ద్వారా ఆస్పత్రులు, కోవిడ్ సెంటర్లకు తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా హోం ఐసోలేషన్‌లో ఉన్న వారికి పౌష్టికాహారం, మందులు అందించారు. వైరస్ వ్యాప్తిచెందకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు.

సెకండ్ వేవ్‌లో..

సెకండ్ వేవ్‌లో వైరస్ విజృంభణ అధికంగా ఉండటంతో సహాయక చర్యలు మరింత తీవ్రతరం చేసింది. జిల్లా వ్యాప్తంగా 8 ఆక్సిజన్ ప్లాంట్లు నుంచి నిరంతర ఆక్సిజన్ సరఫరాకు చర్యలు తీసుకున్నారు. లాక్‌డౌన్ నేపథ్యంలో ఆహార ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 1,000 చొప్పున్న ఆర్థిక సాయం అందించడంతో పాటు ఒక్కొక్కరికీ ఐదు కిలోలు చొప్పున 15 రోజులకు ఒకసారి రేషన్ బియ్యం ఉచితంగా పంపిణీ చేసింది.

సమర్థవంతంగా వ్యాక్సినేషన్

వ్యాక్సినేషన్‌ను అధికార యంత్రాంగం సమర్థవంతంగా నిర్వహించారు. తొలుత ఫ్రంట్‌లైన్ వారియర్స్‌కు వ్యాక్సిన్ అందించారు. అపోహలతో మొదట్లో వ్యాక్సిన్ వేసుకునేందుకు ప్రజలు అంతగా ఆసక్తి చూపించేవారు కాదు. విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సత్ఫలితాలను సాధించింది. కోవిషీల్డ్, కోవాగ్జిన్ వ్యాక్సిన్లకు డిమాండ్ అమాంతం పెరిగింది. అందరికీ వ్యాక్సిన్ వేయించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంది. ఇంటింటికీ వెళ్లి కోవిడ్ వ్యాక్సినేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది.

ఇళ్లలో తలదాచుకున్న నాటి విపక్ష నేతలు

నాడు విపక్షంలో ఉన్న టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు అప్పట్లో బాధితులపై వైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ముఖ్య నేతలు సైతం హైదరాబాద్‌లోని ఇళ్లకే పరిమితమయ్యారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబాలకు అండగా నిలిచారు. సేవా కార్యక్రమాలతో పాటు పెద్ద ఎత్తున నిత్యావసర సరుకులకు అందజేసేవారు.

వెలుగు చూస్తున్న కోవిడ్ కేసులు

ఇప్పటికే మూడు విడతల్లో వచ్చిన మహమ్మారి తాజాగా నాల్గో పర్యాయం వస్తోంది. ఇటీవల విశాఖలోని ఒక కుటుంబానికి చెందిన ఇద్దరితో పాటు చికిత్స అందించిన వైద్యునికి, కడపలో వృద్ధురాలికి సోకింది. దేశవ్యాప్తంగా పలు కేసులు వెలుగు చూడటం ఆందోళన కలిగిస్తోంది.

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో..

కోవిడ్ సెంటర్లలో మెనూ

- ఉదయం : రాగి జావ, కషాయం, పాలు, ఉడికించిన గుడ్లు (2 లేదా3), పండ్లు
- మధ్యాహ్నం : కూరగాయలు, అన్నం, పప్పు, రసం, పెరుగు, డయాబెటిస్ రోగులకు రాగి ముద్ద
- సాయంత్రం : బజ్జీలు, బోండాలు, ఉడికించిన పప్పు దినుసులు
- రాత్రి : చపాతీ, అన్నం ● నిత్యం డ్రైఫ్రూట్స్

కోవిడ్ సేవలు

జిల్లాలో 18 ప్రభుత్వ, 37 ప్రైవేట్ ఆస్పత్రుల్లో కరోనా వైద్య సేవలు

సిద్ధం చేసిన బెడ్లు	25 వేలు
కోవిడ్ సెంటర్లు	46
నిత్యం చేపట్టిన పరీక్షలు	18 వేలు
మొత్తం చేసిన పరీక్షలు	39,46,698
నమోదైన పాజిటివ్ కేసులు	7,27,428

వ్యాక్సినేషన్

మొదటి డోసు	34,79,105
రెండవ డోసు	33,82,114
బూస్టర్ డోస్	1,25,097
18 ఏళ్ల పైబడిన వారికి టీకాలు	1,82,710



లాక్‌డౌన్‌తో పెనుగొండలో రోడ్డు (ఫైల్)

న్యూస్‌రీల్

విశాఖ ఉక్కును కాపాడుకుందాం



ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన

తాడేపల్లిగూడెం (టీఓసీ): విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని, తొలగించాలని కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జేఎన్‌వీ గోపాలన్, జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు. మోదీ బీజేపీ ప్రభుత్వం నష్టాల సాకుతో ప్లాంట్‌ను అమ్మివేయాలని చూస్తోందన్నారు. ఇందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మద్దతు తెలపడం సిగ్గుచేటు అన్నారు. గతంలో పవన్ కల్యాణ్ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను ఆపుతానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రంతో కుమ్మక్కై ప్లాంట్ అమ్మకానికి మద్దతు తెలపడం సరికాదన్నారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సిరపరపు రంగారావు, పట్టణ కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ, అధ్యక్షుడు జవ్వాది శ్రీను, కార్మికులు పాల్గొన్నారు.

పుస్తక విక్రయ కార్యాలయ మేనేజర్‌గా సుధాకర్



తాడేపల్లిగూడెం (టీఓసీ): దూబచర్ల డైట్ కళాశాల సూపరింటెండెంట్ పీవీ సుధాకర్ తాడేపల్లిగూడెంలోని జిల్లా పాఠ్య పుస్తక విక్రయ కార్యాలయం జిల్లా మేనేజర్‌గా బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన జిల్లా మేనేజర్ టి.భాస్కరరావు కాకినాడ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో సూపరింటెండెంట్‌గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల అన్ని టైటిల్స్ పాత జిల్లాలోని 48 మండలాలకు ఫస్ట్ సెమ్‌లో భాగంగా పంపిణీ చేశామని చెప్పారు. పుస్తక విక్రయ కార్యాలయంలో స్టాక్ 12,91,696 ఉండగా, పంపిణీ 11,51,470 జరిగినట్టు చెప్పారు. ప్రస్తుతం 1,40,226 పుస్తకాలు నిల్వ ఉన్నాయన్నారు.

ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

భీమవరం: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. సోమవారం భీమవరం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలువురి నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అర్జీలు పునరావృతం కాకుండా నిర్దిష్ట గడువులోపు పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 16 మంది ఫిర్యాదులు చేశారు. అదనపు ఎస్పీ (అడ్మిన్) వి.భీమారావు పాల్గొన్నారు.

డీఎస్సీ పరీక్షలకు 720 మంది హాజరు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఏలూరులో సోమవారం నిర్వహించిన డీఎస్సీ పరీక్షలకు 720 మంది అభ్యర్థులు హాజరయ్యారు. నగరంలోని సిద్ధార్థ క్వెస్ట్ కేంద్రంలో ఉదయం 180 మందికి 179 మంది, మధ్యాహ్నం 180 మందికి 159 మంది హాజరయ్యారు. సీఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం 200 మందికి 196 మంది, మధ్యాహ్నం 200 మందికి 186 మంది హాజరయ్యారని డీఈఓ ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

జర్నలిస్టులకు న్యాయం చేయాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): కేంద్రం రద్దు చేసిన రెండు కార్మిక చట్టాలను పునరుద్ధరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఎస్ శంకరరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు ఎస్‌డీ జబీర్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలో సంఘాలకు అతీతంగా పాత్రికేయులు, రైతు సంఘ ప్రతినిధులు పాల్గొని సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. విలేకరులు అందరికీ ప్రభుత్వ గుర్తింపు అక్రెడిటేషన్ ఇవ్వాలని, మూడు సెంట్ల చొప్పున స్థలాలు ఇవ్వాలన్నారు.

ఆయిల్‌పామ్ రైతుల ఆక్రందన

ఏలూరు(ఆర్ఆర్‌పేట): పామాయిల్ దిగుమతి సుంకం 50 శాతానికి పెంచాలని, ఆయిల్‌పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ ఆయిల్‌పామ్ రైతుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని తగ్గించడంతో ఆయిల్‌పామ్ గెలల ధరలు తగ్గి రైతులు నష్టపోతున్నారన్నారు. దేశంలోనే అత్యధిక ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం ఆంధ్రప్రదేశ్‌లో, రాష్ట్రంలోనే అధిక సాగు ఏలూరు జిల్లాలో ఉందని, రాష్ట్రంలో రైతులు, కూలీలు, కార్మికులు 10 లక్షలకు పైగా కుటుంబాలు ఆయిల్‌పామ్‌పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్లు రామకృష్ణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి సిరిబత్తుల సీతారామయ్య, ఆయిల్‌పామ్ రైతుల సంఘం నాయకులు గంటా పాపారావు, దాసరి జానకిరామరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ఆయిల్‌ఫెడ్ కొత్త ఫ్యాక్టరీలు నిర్మాణం చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం ఆయిల్ ఫెడ్ కర్మాగారం అభివృద్ధి జరగలేదన్నారు. ఫలితంగా ఆయిల్ రికవరీ శాతం (ఓఈఆర్) తక్కువగా చూపడంతో రైతులు నష్టపోతున్నారన్నారు.

‘సాక్షి’ కార్యాలయాలపై దాడులు అమానుషం

గళమెత్తిన ఉద్యోగులు

పెంటపాడు: రాష్ట్రంలోని ‘సాక్షి’ కార్యాలయాలపై టీడీపీ శ్రేణుల కుట్రపూరిత దాడులను ఖండిస్తూ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం యూనిట్ ఉద్యోగులు గళమెత్తారు. సాక్షి మీడియాపై భౌతిక దాడులకు నిరసనగా పెంటపాడు మండలం ప్రత్తిపాడులోని సాక్షి యూనిట్ కార్యాలయం వద్ద సోమవారం రాత్రి ఉద్యోగులు కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ‘సాక్షి’పై కుట్రపూరిత, అక్రమ దాడులను ఖండించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని నినదించారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు

‘సాక్షి’ కార్యాలయాలపై దాడిని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని జర్నలిస్ట్ సంఘాలు తీవ్రంగా ఖండించాయి. దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీడబ్ల్యూజే జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఏలూరులో డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్‌కు, భీమవరంలో సీఐ నాగరాజుకు జర్నలిస్ట్ సంఘాల నాయకులు ఫిర్యాదులు అందజేశారు. దాడులకు తెగబడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ నూజివీడులో సీఐ సత్యశ్రీనివాస్‌కు, నరసాపురంలో ఎస్సై జయలక్ష్మికి, జంగారెడ్డిగూడెం స్టేషన్‌లో ఎస్సై జబీర్‌కి, తాడేపల్లిగూడెం స్టేషన్‌లోనూ మీడియా ప్రతినిధులు ఫిర్యాదులు చేశారు.



ప్రత్తిపాడులోని సాక్షి యూనిట్ కార్యాలయం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న సంస్థ ఉద్యోగులు



ఏలూరులో డీఎస్పీ శ్రావణ్‌కుమార్‌కి వినతిపత్రం అందజేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిరసన

ఏలూరు టౌన్: ఏలూరు ‘సాక్షి’ కార్యాలయంపై టీడీపీ కూటమి నేతలు దాడులపై ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా కమిటీ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఏలూరు డీఎస్పీ డి.శ్రావణ్‌కుమార్‌కు వినతిపత్రం నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ‘సాక్షి’ టీవీ జిల్లా ప్రతినిధి పోతురాజు మాట్లాడుతూ మీడియా కార్యాలయాలపై దాడులకు పాల్పడటం సరికాదన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి బీకే కిషోర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యాన్ని హరించేలా కూటమి ప్రభుత్వం సీనియర్ జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించటాన్ని తప్పుబట్టారు. ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలని, ఇదే తరహాలో అక్రమ కేసులు, దాడులు చేస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు ఉర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ‘సాక్షి’ టీవీ డిబేట్‌లో ఒక అంశానికి సంబంధించి జరిగిన చర్చ విషయమై సంబంధితులు క్షమాపణలు చెప్పినా ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారని చెబుతున్నారని, ఇలాంటి చర్యలతో జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేయటాన్ని తప్పుబడుతున్నామని చెప్పారు.

ఏపీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఎస్.సంజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు వి.మధుసూర్యప్రకాష్, సీహెచ్ రామకృష్ణరాజు, ఫొటో జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌కే రియాజ్, సీనియర్ జర్నలిస్టులు గుండిమెడ రామచంద్రశర్మ, కర్రి అప్పలరాజు, వంశీధర్, ఎం.రాజేష్‌కుమార్, బి.భరత్‌కుమార్, గంజి చంటి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

భీమవరం: స్థానిక అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రంలో సోమవారం జిల్లాలో పదో తరగతి, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ మనబడి నాడు–నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దారని, తల్లిదండ్రులు ప్రైవేట్ వ్యామోయం వీడి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కలెక్టర్ సీహెచ్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని 20 మండలాలకు చెందిన 119 హైస్కూల్ విద్యార్థులకు, 34 మంది ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.20 వేల విలువైన చెక్కు, మెడల్, ప్రశంసా పత్రం అందజేస్తున్నామన్నారు. భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, డీఈఓ ఈ.నారాయణ, ఇంటర్మీడియెట్ విద్య జిల్లా అధికారి ఎ.నాగేశ్వరరావు, ఏపీసీ పి.శ్యామ్‌సుందర్, డీఈఓ ఏడీ సత్యనారాయణ, డిప్యూటీ ఏఓ ఎస్.రమేష్, సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు పాల్గొన్నారు.



అవార్డులు అందిస్తున్న ఎంపీ సత్యనారాయణ, ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి

యోగాభ్యాసంతో మానసిక వికాసం

కలెక్టర్ నాగరాణి

భీమవరం(ప్రకాశం చౌక్): యోగాభ్యాసంతో మానసిక వికాసం, ఆరోగ్యమైన జీవన విధానం సొంతమవుతుందని కలెక్టర్ సీహెచ్ నాగరాణి అన్నారు. యోగాంధ్ర–2025 కార్యక్రమాల్లో భాగంగా సోమవారం భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతి వనంలో జరిగిన యోగా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ప్రజలతో కలిసి ఆమె పాల్గొన్నారు. అంతర్జాతీయ క్రీడాకారిణి, యోగా మాస్టర్ ట్రైనర్ బి.శిరీష యోగా విశిష్టతను వివరిస్తూ యోగాసనాలు చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఈనెల 16న పేరుపాలెం బీచ్‌లో ప్రత్యేక యోగాంధ్ర, 19న భీమవరంలో సుమారు ఐదు వేల మంది క్రీడాకారులు, అథ్లెటిక్స్‌తో ప్రత్యేక యోగ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. జిల్లాలో పది లక్షల మందిని యోగాసనాల కార్యక్రమంలో భాగస్వాములు చేసే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఆర్డీఓ కె.ప్రవీణ్‌కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఏఎస్ఆర్ సాంస్కృతిక కేంద్రం అధ్యక్షుడు గాదిరాజు సుబ్బరాజు, ఆయుష్ శాఖ అధికారి డాక్టర్ హరి శ్రీనివాస్, యోగ సాధకులు పాల్గొన్నారు.



యోగా కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి, అధికారులు

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌పై..

స్వర్ణాంధ్ర–2047 విజన్ అమలుకు విజన్ డాక్యుమెంట్ యూనిట్ల ఏర్పాటు మరింత ఊతంగా ఉంటుందని కలెక్టర్ సీహెచ్ నాగరాణి అన్నారు. సోమవారం రాష్ట్ర సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుంచి జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి, అధికారులతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు.

అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యం

జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

భీమవరం (ప్రకాశం చౌక్): పీజీఆర్ఎస్ (మీకోసం)లో వచ్చిన అర్జీలను సకాలంలో నాణ్యతతో పరిష్కరించాలి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్‌లో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గడువులోపు అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అర్జీల్లో కొన్ని..

- ఇరగవరం గ్రామానికి చెందిన వీరమనేని రమాదేవి, వీరమేని కృష్ణబాబు తమకున్న ఎకరా భూమిని ఆన్‌లైన్ చేయాలని, దీనిపై పలుమార్లు తహసీల్దార్‌ను కలిసి సమస్య పరిష్కారం కాలేదని అర్జీ అందజేశారు.
- పాలకోడేరు వివేకానంద కాలనీవాసులు తమ కాలనీలో సమీపంలో బోర్లు వేసి భూగర్భ జలాలను భారీ పైపులైన్ల ద్వారా రొయ్యల పరిశ్రమకు తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని, చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.
- అత్తిలికి చెందిన పి.లక్ష్మి తాను కాలేయ సమస్యతో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నానని, ఇద్దరు పిల్లలతో జీవనం కష్టంగా మారిందని తనకు పింఛన్ అందించాలని వినతిపత్రం సమర్పించారు.
- దిరుసుమర్రు ఒకటో వార్డు వాసులు తమ ఇళ్ల పీకేసీ గతంలో గునుపూడి గ్రామంలో పట్టాలు ఇచ్చారని, అయితే ఇప్పటికీ స్థలాలు కేటాయించలేదని చర్యలు తీసుకోవాలని కోరారు.
- మొగల్తూరు మండలం ముత్యాలపల్లికి చెందిన డి.నాగేశ్వరరావు నవోదయం 2.0 కార్యక్రమం ద్వారా పునరావాసం కల్పించేందుకు తనను ఎంపిక చేశారని, అయితే ఎటువంటి సహాయం అందలేదని, ఆర్థిక సాయం అందించాలని అర్జీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఓ కె.శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, డీఎం సివిల్ సప్లయిస్ టి.శివరామ ప్రసాద్, డీఎంహెచ్ఓ జి.గీతాబాయి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో అర్జీదారులతో మాట్లాడుతున్న జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి

మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా సెకండరీ గ్రేడ్ టీచర్లకు మాన్యువల్ విధానంలోనే కౌన్సెలింగ్ నిర్వహించాలని, ఉపాధ్యాయుల నిరసనలతో ప్రభుత్వం దిగిరాక తప్పదని ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ లంకలపల్లి సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పూర్వపు పశ్చిమగోదావరి జిల్లా కార్యాలయం వద్ద సోమవారం ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన నిరాహార దీక్ష శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. బదిలీల అంశంలో ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. తమ డిమాండ్ల సాధన కోసం మంగళవారం పాఠశాల విద్యాశాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించనున్నామన్నారు. దీక్షల్లో పాల్గొన్నవారికి ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ గుగ్గులోతు కృష్ణ మజ్జిగ ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఎస్టీయూ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కేఆర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ ముస్తఫా అలీ, రవికుమార్ రుద్రాక్షి, యూటీయూ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు విజయ రామరాజు, ఏపీటీఎఫ్ 1938 ఏలూరు జిల్లా అధ్యక్షుడు జి.మోహన్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు బి.రమణ, ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పీబీవీఎస్ఎల్ నారాయణ, వైఎస్ఆర్‌టీఏ ఏలూరు జిల్లా అధ్యక్షుడు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



టీచర్ల దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ సాయి శ్రీనివాస్

క్లుప్తంగా

జైలు నిర్మాణ పనులను పరిశీలించిన డీఐజీ

కైకలూరు: కైకలూరులో నిర్మిస్తున్న జైలు, పెట్రోల్ బ్యాంకు నిర్మాణ పనులను రాష్ట్ర జైళ్ల శాఖ డీఐజీ ఎం.వరప్రసాద్ సోమవారం పరిశీలించారు. అనంతరం కైకలూరులో ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల సంస్థల సూచనలతో ఖైదీలకు అన్ని సౌకర్యాలతో నూతన నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. దాదాపు 60 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. గతంలో కొందరు ఖైదీలు స్నానాల గదుల్లో పైన ఊచలకు ఉరి వేసుకుని ఆత్మహత్యలు చేసుకునేవారన్నారు. అలాంటి సమస్యలు లేకుండా స్నానాల గదుల ఎత్తు తగ్గించి, పైన ఓపెన్‌గా ఉంచుతామన్నారు. పెట్రోలు బ్యాంకు వచ్చే నెలలో ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయవాడ డీఎస్‌జేవో ఆఫీస్ జైలర్ వి.ఉమామహేశ్వరరావు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి వెతలు



గుండుగొలనులో దుర్వాసన కొడుతున్న వింధ్యవాసిని చెరువు నీరు

భీమడోలు: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తింది. మంచినీటి చెరువుల నీటి మట్టాలు అడుగంటాయి. పంచాయతీలు తాగునీటిని సరఫరా చేయలేక గత 10 రోజులుగా బోరు నీరు కలిపిన నీటిని కొన్ని గ్రామాల్లో సరఫరా చేస్తున్నారు. మరిన్ని గ్రామాల్లో బోరు నీటిపైనే ఆధారపడుతున్నారు. గోదావరి కాల్వ మూసి 40 రోజులైంది. చెరువుల్లో అరకొరగా నింపడంతో పాటు వేసవి నీటి వినియోగం పెరగడంతో నీరు అడుగంటింది. దీంతో గ్రామాల్లో దాహం కేకలు వినిపిస్తున్నాయి. గోదావరి కాల్వకు అనుకుని ఉన్న పూళ్ల, పాతూరు, కురెళ్లగూడెం, సూరప్పగూడెం, గుండుగొలను, కొల్లేరు గ్రామాల్లో మంచినీటి చెరువుల్లో నీటి మట్టాలు అడుగంటాయి. ఫిల్టర్ చేసి ఆ నీటిని సరఫరా చేయడంతో దుర్వాసన వస్తోంది. నెల రోజులు దాటితే తాగునీటి తీర్చే సామర్థ్యం తీర్చే చెరువులు లేవు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో తాగునీరు ఇవ్వలేని దయనీయ స్థితిలో ఉన్నారని ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. గోదావరి కాల్వ పూడికతీత, కర్రనాచు తొలగింపు పనులు ఇంకా కొనసాగుతున్నాయి. దీంతో వారం రోజులు తర్వాత కాల్వకు నీటిని వదిలే అవకాశాలున్నాయి. ఇప్పటికే గ్రామాల్లో మంచినీటి కోసం అల్లాడిపోతున్నారు. ప్రైవేటు వాటర్‌ను కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. గుండుగొలనులోని వింధ్యవాసిని, బ్రాహ్మణ చెర్వులోని నీటి మట్టాలు పడిపోయాయి. బోరు నీరు, ఉప్పునీరు ఇవ్వడంతో ఈ నీటిని నిలుపుదల చేసి ట్యాంకర్ల ద్వారా నీటికి పంపిణీ చేయాలని భీమడోలు ఏఎంసీ మాజీ చైర్మన్ వగ్వాల భాస్కర్ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనీ, ఎస్సీ ఏరియా, ఇతర ప్రాంతాలకు గత పది రోజులుగా బోరు నీరే ఇస్తున్నారని, విషయాన్ని ఇంచార్జి గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లగా గోదావరి కాల్వకు నీటిని విడుదల అయ్యే వరకు ఈ సమస్య పరిష్కారం కాదంటున్నారని ఫిర్యాదు చేసారు. ట్యాంకర్ల ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలని ఎంపీడీవో, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ సమస్యపై గుండుగొలను ఇరిగేషన్ సెక్షన్ ఏఈ సుబ్రహ్మణ్యంను వివరణ కోరగా.. రెండు, మూడు రోజుల్లో గోదావరి నీరు గుండుగొలను సెక్షన్‌కు చేరుకుంటుందని.. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నందున ఉన్నతాధికారులు గోదావరి కాల్వకు నీటిని విడుదల చేశారన్నారు.

WANTED TEACHERS
Experienced Teachers to teach
6th to 10th E.M.
PHYSICS,
MATHS, P.ET.,
Salary : No bar for deserving Candidates
Walk-In-Interview Date :
11.06.2025 to 17.06.2025
NARAYANA E.M.SCHOOL
Neeladripuram,
Near Tadepalligudem,
Cell : 99495 43363

Wanted Receptionists
Male or Female
Wanted Receptionists
Male or Female to work at
KN SUITES
Experienced Candidates in Hotel Management with GoodCommunication Skills in English, Telugu and Hindi with Computer Knowledge are Required
WALK IN or CONTACT
K.N.SUITES
3 Star Hotel, RTC Out Gate, K.H.Road, Tadepalligudem -1,
Ph: 91336 76699

కెనరా బ్యాంక్ Canara Bank
ఆకివీడు బ్రాంచ్ (2775)
1-12/1-4, సూర్య ప్లాజా, కత్తిపూడి పామర్రు రోడ్డు, ఆకివీడు-534235, ప॥గో॥ జిల్లా.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికై ఇ-వేలం ప్రకటన.

[illegible] రూ. 24,82,072.72/- [illegible] తేది 25 06 2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నది" అది [illegible]

ఇ-వేలం తేది & సమయం: 25-06-2025, మ॥ 02:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది:25.06.2025, మ॥ 12:00 గంట లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

[illegible]

రిజర్వు ధర: రూ. 36,73,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,67,300/-

[illegible]

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఆకివీడు బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 83310 15659.

ఇ వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), సెల్.నెంబర్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 06.06.2025, ప్రదేశం: ఆకివీడు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
గణపవరం బ్రాంచ్ (6083)
గణపవరం, ఆంధ్రప్రదేశ్-534198
ఫోన్ : 08818-256688, 83338 13824

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికై ఇ-వేలం ప్రకటన.

[illegible] M/s శ్రీ లక్ష్మీ [illegible] రూ. 11,68,419/- [illegible] తేది 27-06-2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నది అది" అనే ప్రాతిపదికన [illegible]

ఇ-వేలం తేది & సమయం: 27-06-2025, మ॥ 02:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (BAANKNET) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది:27.06.2025, మ॥ 12:00 గంట లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

[illegible]

రిజర్వు ధర: రూ. 35,07,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,50,700/-

[illegible]

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, గణపవరం బ్రాంచ్, అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 83338 13824.

ఇ వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Baanknet), సెల్.నెంబర్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.

తేది: 06.06.2025, ప్రదేశం: గణపవరం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 88024 89999 [B-2533]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2634]

INSURANCE

■ ఇంటర్ పాసై ఉద్యోగం కోసం చూస్తున్నారా... TATA AIA LIFE INSURANCE ఉచిత ఫ్రాంచైజ్ ద్వారా ఇంటి వద్ద నుంచే లక్షలు సంపాదించండి .ఉచిత శిక్షణ లైసెన్స్ కోసం సంప్రదించండి ఫోన్ : 77999 59777, 91433 64777. [SCA25004744]

Wanted

■ కేర్ టేకర్స్ (M/F), నర్సులు, ఆయాలు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే ఉండి చూసుకొనుటకు, అత్యధిక జీతం+వ+భో. ఏజెంట్ కమీషన్ 6 వేలు. ✆ 91608 35559, 78158 35561 [B-83]

■ భీమవరంలో చిన్న కిరాణా షాప్‌లో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. అనుభవం గల వారికి ఎక్కువ, అనుభవం లేని వారికి 8000. టైమింగ్స్: 9 AM to 8.30 PM. Ph : 9849887842 [HA-212]

■ కష్టలెస్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు -40వేలు, ఫ్రీ రూం+భోజనం. Hyd. 9014885406 [HA-15924]

■ Wanted Technicians: (1) ITI / Diploma: Electrical / Electronics / Mechanical, Engineers: (2) B.Tech / M.Tech: EEE / ECE / Mechanical. Freshers also welcome. Venue: Sunanda Renewable Energies Pvt. Ltd, Banjarahills Hyderabad. email:hr@sunanda groups.com. Cont: 9542226777, 7207705666 [G-2276]



గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నివేదిత విద్యాలయం ఏర్పాటు అభినందనీయం



మొక్కలు నాటుతున్న కలెక్టర్ నాగరాణి, శారద మఠం అధ్యక్షురాలు

కాళ్ల: స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నివేదిత విద్యాలయం ఏర్పాటు అభినందనీయమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. కాళ్ల మండలం పెద్ద అమిరంలో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించిన నివేదిత విద్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం విద్యాలయాన్ని కలెక్టర్, గుంటూరు శారద మఠం అధ్యక్షురాలు ప్రవాజిక భవాని ప్రాణమాతాజీ ప్రారంభించారు. తరగతి గదులలో మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు విద్యతో పాటు విలువలతో కూడిన మన సంస్కృతి, సాంప్రదాయాలను నేర్పి ఉత్తములుగా తీర్చిదిద్దటమే లక్ష్యంతో బాలికలకు ఉచిత విద్యాలయాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. శారద మఠం అధ్యక్షురాలు ప్రవాజిక భవాని ప్రాణమాతాజీ మాట్లాడుతూ ఎల్‌కేజీ నుంచి 7వ తరగతి వరకు పేద బాలికలకు మాత్రమే విద్యను అందిస్తామన్నారు. సుమారు 770 మంది బాలికలకు ప్రవేశం కల్పించనునట్లు తెలిపారు. తెలుగుతో పాటుగా ఇంగ్లీష్ మీడియంలో కూడా ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు.

ఉద్యాన వర్సిటీతో శశి ఒప్పందం



ఎంఓయు పత్రాలను మార్చుకుంటున్న దృశ్యం

తాడేపల్లిగూడెం: విద్య, పరిశోధన, శిక్షణ రంగాల్లో పరస్పర సహకారానికి సంబంధించి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ, శశి ఇంజనీరింగ్ కళాశాల మధ్య సోమవారం ఎంఓయు కుదిరింది. విద్యార్థులకు పరిశోధన అవకాశాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణ, ఇంటర్న్‌షిప్, జాయింట్ ప్రాజెక్టుల ద్వారా ప్రయోజనం పొందే అవకాశాలు ఈ ఎంఓయు ద్వారా కలగనుంది. విద్యారంగ అభివృద్ధి, నూతన ఆవిష్కరణలు, వ్యవసాయ, ఉద్యాన సాంకేతికల్లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. రెండు సంస్థల అభివృద్ధికి ఈ ఒప్పందం తోడ్పాటుగా నిలవనుందని ఉద్యాన వర్సిటీ వీసీ కె.గోపాల్, శశి వైస్‌చైర్మన్ మేకా నరేంద్రకృష్ణలు అన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ కె.గోపాల్, డైరెక్టర్ ప్రోగ్రామ్స్ కె.ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసును ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రావణ్‌కుమార్

ఏలూరు టౌన్: ఏలూరు మండలం తంగెళ్ళమూడి భాగ్యనగర్ కాలనీలో గత నెలలో జరిగిన చోరీ కేసును వన్‌టౌన్ సర్కిల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయతో ఛేదించారు. డీఎస్పీ డీ.శ్రావణ్‌కుమార్ వివరాలు వెల్లడించారు. తంగెళ్ళమూడి భాగ్యనగర్ కాలనీకి చెందిన పడవల వెంకట శ్రీనివాస్ ఏపీ ట్రాన్స్‌కోలో పనిచేస్తున్నారు. మే నెల 26న కుమారుల చదువుల నిమిత్తం రాజమహేంద్రవరంలో అద్దె ఇల్లు చూసుకునేందుకు కుటుంబంతో కలిసి ఇంటికి తాళాలు వేసి వెళ్ళారు. పనులు ముగించుకుని సాయంత్రం 6 గంటలకు ఇంటికి వెళ్లగా తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బంగారు ఆభరణాలు, నగదును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. శ్రీనివాస్ ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐ సీహెచ్‌కే దుర్గాప్రసాద్ కేసు నమోదు చేశారు. సీసీ టీవీ ఫుటేజ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడు సత్తినపల్లి రాకేష్‌ను సోమవారం మధ్యాహ్నం ఏలూరు హనుమాన్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. పెదపాడు ఇందిరా కాలనీకి చెందిన రాకేష్ చోరీ చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచ్, డోర్ నెం.26-15-150, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, చెంగలరావుపేట, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్.
ల్యాండ్ లైన్ ఫోన్ నెంబర్: 0891-2537792/2537782, మొబైల్ నెంబర్: 9324517291, ఇ-మెయిల్ ఐడి: ubin0817295@unionbankofindia.bank

స్థిరాస్తుల/చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూలు 8 (6)/6(2) ప్రొవిజన్స్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల/చరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిర & చరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో [illegible] సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర మరియు జమచేయవలసిన ధరావత్తు వివరములు దిగువున వివరించబడినవి.

ఇ-వేలం తేది & సమయం: 26-06-2025, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపులతో)

[illegible]

రిజర్వు ధర: రూ. 1,53,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 15,30,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,53,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 1,84,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 18,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 2,00,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 1,44,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 14,40,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 1,50,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 4,77,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 47,70,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 5,00,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 20,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,00,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 20,00,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 13,80,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 1,38,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 13,80,000/-

[illegible]

రిజర్వు ధర: రూ. 4,70,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 47,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 4,70,000/-

ప్లాంట్ మరియు మెషినరీ వివరములు:

M/s. శ్రీ శ్రీనివాస స్పిన్‌టెక్స్ (ఇండియా) లిమిటెడ్ యొక్క ప్లాంట్ మరియు మెషినరీ, డి.నెం. 8-104, కె.ఎస్.రోడ్డు, పెదతాడేపల్లి గ్రామం, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా, ఏపి-534101

No.	Description of machinery & Equipment	Qty
	Unit-I (installed during 2008-2009) Capacity: 18000 Spindles:	
A	**Blow Room Section LMW make**	
1	Step Cleaner B3/6 -2008 Model, Flex Cleaner, Unimax	1 Set
2	Vetal Fire Protection, Vetal Scan & VXL Plant, Blowers	1 Set
3	Round Bale Plucker	2 No's
4	Bale Press	---
5	Carding V3 Model LA7/5 LC 300A	10 No's
6	Draw Frame L D2 2010	2 No
7	Draw Frame RSB Model	3 No's
8	Speed Frame LF1400 A with Unirolls	4 No's
9	Ring Spinning LK 6/5 Model with Unirolls	15 No's
10	Auto Coner Muratec with OHTC	6 No's
11	Humidification Plant Batliboi Company Make	1 Unit
12	Ventilator	1 Unit
13	Simplex Bobbins	1 Lot
14	Overhead Travelling Cleaner	25 No's
15	Moving Trollies	40 No's
B	**Lab Room**	
16	Wrap reel Standard model (Not verified)	1 No
17	Uster Testing machine (Yarn Stright) (Not verified)	2 No
C	**Buffing Room**	
18	Hydraulic Cot Grinding Machine	1No
19	Spindle Lubricating Machine	1No
20	Multi Roller Mounting Machine	1No
21	On card Flat Grinding Machine	1No
22	Gravita Traverse wire Sharpner	1No
23	Hydraulic Bale Staker Power Operatir with Suitable AC Power	1No
24	Roller Cleaner	2 No's
25	GI Ducting Lines in 3 Units	1 Lot
26	Fire Equipments	1 Lot
27	Spring with castor, SS top ring	1 Lot
28	Semi Automatic Strapping machine	1 No
29	Nilkamal Crates	1 Lot
	Unit - II & III (installed during 2010-2012)	
A	**Blow Room Section**	
1	Trutzschler Machinery in Blow room	1 Lot
2	Bale Plukking Machine Horizental	1 No
3	Interlinking Panel	1 No
4	Deduster Unit Bypass Valve	1 No
5	Unimix	1 No
6	Flexi Clean	1 No
7	Ventilator	1 No
8	Unit Clean	1 No
9	Contamination Cleaner	1 No
10	Metal Detecters	1 No
11	Univac Waste Study Machine	1 No
B	**Preparatory Section**	
12	Auto Coners Murato Make	7 No's
13	Non Auto Dropper ring frames LR9A/1 1440 Spindles with Unirolls	26 No's
14	Simplex Make 140 Spindles, LF 4200/A Model, Speed Frame	3 No's
15	Zinser Make, 68i Model, Speed Frame	1 No
16	Draw Frame LMW Make, LD2 Model	2 No's
17	Carding Machine TC5-3	10 No's
18	Over head Cleaners, Simplex Bobbins & Ring Tubes	1 Lot
19	Waste Collection System (VXL) for 26 No's of Ring Frames Model LR9A/1	4 Units
20	Continuous waste collection System for cards & blow room Make: VXL systems	
21	Humidifification Plant Material (Batliboi Limited & AREA/Aesa Air Engineering)	1 Lot
22	Pump, Eliminator Frames, Water Filter, Spray Bank, Pipe Fittings for Humidification System	1 Lot
23	ADB Dampers, VGR Fans cyclone, Air tight doors etc.,	1 Lot
24	Overhead travelling cleaner suitable for KTTMR X 240e, etc.,	1 Lot
25	Overhead travelling cleaner suitable for KTTMR X 240e, Central Waste Collection system etc.,	
	Unit - IV (installed during 2013)	
1	Blow room Machinery Consisting of Automatic, Bale Opener, fans, condenesers, Pre cleaner, Magnet Trap, Universal mixer, feed trunk, Cleaner, Dust Separator, Air Separator and Electrical Control Panel	1 Set
2	Carding Machines - TC5-3 Trutzschler make with all accessories	4 no's
3	Draw Frames -RSB D22 Rieter make	1 No
4	Continuous waste collection System for cards & blow room Make: VXL systems	1 Set
5	Humidification system Make: BATLIBOI Ltd	1 Set
6	Bale press with 4 Silos including Hydraulic power pack and control panel, Intermittent waste collection system Make: Indo Texnology Pvt Ltd.	1 Set
7	Spark Detectors and Spark Diverters	2 Sets
8	Carding Cans, Rotor cans and drawing cans	1 Set
9	Electrical control panels, cables, stabilizers, ACB Switches, APFC Panels, Lighting, Conductors, lugs, glands etc.,	1 Set
10	Dedicated Feeder - 133/33KV Electric Line (Work is under progress)	1 Set
11	Blow room & Carding ducting, waste pipeslines, HM plant etc.,	1 Set
12	Compressors and Air line systems	1 Set
13	False ceiling & Ducting	1 Set
14	Rotor spinninng machine Model: R35, Make: RIETER, No of Rotors: 480	3 No's
	Compressor Room	
16	Screw Compressors, Kaeser Make, BSD 72 Model along with Dryer	1 No
17	Screw Compressor, Chicago Make, CP-60 Model along with Dryer	1 No
18	Screw Compressor, Atlas Capco Make, GA 37+ Model along with Dryer	1 No
19	Reciprocating Compressor, Ingersoll Rand Make	1 No
	Power House & Sub Station	
20	Electric Generating Set 62.5 KVA, 125 KVA, Cummins Make	2 No's
21	Crompton Greaves VCB , ACBS	4 No's
22	Insust Cable PVC Insulated	1 unit
23	Maximum Demand Controller	1 unit
24	Compact SDF Change Ovewr 200A 4 Pole	2 unit
25	Transformer 2000KVA	1 No
26	Aluminium Reflector Lighting & Fittings	1 unit
27	Make Low Loss power capacitors 2000KVAR	1 unit
28	Stabilizer with first Fitting of oil	1 unit
29	Blow room control panel & Preparatory & Spinning Control	1 unit
30	Fabrication & Supply of 4 pole Structure	1 unit
31	Potential transformer including intial filling of oil	1 unit
32	50* 6mm GI flats for 3 Units	1 unit
33	Sheet Steel Clad flats for 3 units	1 unit
34	Auto coner control panel including Alumnium Bus Duct	1 unit
35	PCB Panels - 3 No's including Capacitors & Contractors electrical material	1 unit
	Electrical Equipment	
36	Electrical Cables (universal & Bhavani)	1 Lot
37	Electrical Digital Meters	1 Lot
38	Electrical Switch gears	1 Lot
39	Electrical Trasformer 4500KVA	1 Lot
40	Panel Boards	1 Lot
41	Electrical CTS	1 Lot
42	Electrical Sub Station	1 Lot
43	Electrical Capacitors	1 Lot
44	Electrical Ducting Work	1 Lot
	Accessories	
45	Electronic Weigh Bridge 40MT	---
46	Fire Equipments	---
47	HDPE Cans (100 no's 1m, 400Ø - 300 No's	---
48	Crates - 300 No's	---
	UNIT - 1 (STORE ROOM)	
1	Wooden Table	1 No
2	Welding Machine	1 No
3	Ceiling Fans	2 Nos
4	Iron Safe	1 No
5	Metal Scrap	1 Lot
	UNIT - 1 (Building - 2, First Floor)	
6	Wooden Chairs	5 Nos
7	Ceiling Fans	6 Nos
8	Iron Chairs	5 Nos
9	Blue Star AC	1 No
10	Water Geyser	1 No
11	Dressing Table	1 No
12	Make : Videocon, Mini Fridge	1 No
13	Make : Vonida, Washing Machine	1 No
14	Iron Stools	2 Nos
15	Dining Table	1 No
16	Glass Teapoy	1 No
	OFFICE ROOM for All 4 UNITS	
17	Iron Chair 3 seater	2 Nos
18	Ceiling Fans	7 Nos
19	AC	1 Nos
20	Office Tables	9 Nos

రిజర్వు ధర: రూ. 25,00,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,50,00,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 25,00,000/-

బ్యాంకు యొక్క వెబ్‌సైట్‌లో నియమనిబంధనలలో పేర్కొన్న విధంగా ఎన్‌కంబ్రెన్స్. (1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ https://baanknet.com ద్వారా నిర్వహించబడును. (2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://baanknet.com దర్శించండి మరియు లాగిన్ & రిజిస్ట్రేషన్ కొరకు వెబ్‌సైట్ హోమ్‌పేజీలో "బయ్యర్ రిజిస్ట్రేషన్" లింక్‌ను దయచేసి క్లిక్ చేయండి. (3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

తేది : 06.06.2025, స్థలం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



పెంటపాడు తహసీల్దార్‌గా బాధ్యతల స్వీకరించిన రాజరాజేశ్వరిని అభినందిస్తున్న వీఆర్వోలు

పెంటపాడు: పెంటపాడు నూతన తహసీల్దార్‌గా తలారి రాజరాజేశ్వరి నియమితులయ్యారు. నర్సాపురం రూరల్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న ఈమె బదిలీపై ఇక్కడకు వచ్చారు. మండలంలో ఇంకా కొన్ని గ్రామాల్లో పూర్తికాని భూసంరక్ష పనులను పూర్తిచేయడంతో పాటు, ప్రజలు నిత్యం చేరువగా ఉంటూ రెవెన్యూ సమస్యలను గుర్తించి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ సందర్భంగా మండల వీఆర్వోలు, సర్వేయర్లు, ఎంపీడీవో బాలాజీ, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం



పెదఅమీరంలో మైక్రో వాటర్ ప్లాంట్ ప్రారంభించి నీరు అందిస్తున్న డిప్యూటీ స్పీకర్, కలెక్టర్

కాళ్ల: నియోజకవర్గంలోని ప్రజలకు స్వచ్ఛమైన సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యమని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు అన్నారు. కాళ్ల మండలం పెదఅమీరంలో రూ.15లక్షల నిధులతో నిర్మించిన 10 లక్షల లీటర్ల కెపాసిటీ గల మైక్రోఫిల్టర్‌ను కలెక్టర్ సి.నాగరాణి, కెనరా బ్యాంక్ ఎండీ కలిదిండి సత్యనారాయణ రాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంకు వారు నియోజకవర్గంలో 25 మైక్రో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ముందుకు రావడం శుభపరిణామమన్నారు. అనంతరం గ్రామ పరిధిలో భీమవరానికి సమీపంలో ఎన్టీఆర్ పేరుమీద నిర్మిస్తున్న ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు కలెక్టర్ నాగరాణితో కలిసి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాధరాజు, మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్న ప్రసాద్, డీసీ చైర్మన్ గోకరాజు వెంకటశివరామరాజు తదితరులు పాల్గొన్నారు.

లెప్రసీ రోగులకు మందులు, బియ్యం పంపిణీ



లెప్రసీ రోగులకు పింఛన్ పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం: పట్టణంలోని విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ, డాక్టర్ బీవీ రాజు ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బీవీ రాజు వర్ధంతి సందర్భంగా సోమవారం భీమవరం పరిసర ప్రాంతాల్లో వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా బీవీ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరిసర ప్రాంతాల్లోని లెప్రసీ సెంటర్లలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని సెంట్‌మేరీస్ లెప్రసీ సెంటర్‌లో లెప్రసీ, ఎయిడ్స్, టీబీ రోగులకు సుమారు రూ.50 వేల విలువ కలిగిన మందులు, బియ్యం అందజేశారు. 7వ వార్డులోని లెప్రసీ సెంటర్‌లో రోగులకు బియ్యం, పండ్లు, నెలవారీ పింఛన్లు అందించారు.

నిబంధనలు పాటించని స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

భీమవరం: నిబంధనలు పాటించని ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ లక్ష్మణ్, బి గణేష్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పట్టణంలోని అనేక ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు, యూనిఫామ్ వంటివి విక్రయిన్నా విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

పెనుగొండ: రెండు నెలలుగా ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి షేక్ పాదుషా ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వడలిలో ఉపాధి కూలీల పని ప్రదేశాన్ని పరిశీలించి, ఉపాధి కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రెక్కాడితే గాని, డొక్కాడని వ్యవసాయ కూలీలు ఉపాధి పనులను ఆశ్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటే వేతనాలను చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలు మండుతుండడంతో కార్మికులకు తాత్కాలిక నీడను, తాగునీటి సౌకర్యం కల్పించడంలోనూ, ఉపాధి కూలీలకు పనులు చూపడంలోనూ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నౌడు రమణ, పార్వతి, సర్వేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

జాడలేని తల్లికి వందనం

- ఏడాది గడిచిపోయిందంటూ తల్లుల ఆందోళన
- ఈ ఏడాదైనా ఇస్తారా అంటూ ఆందోళన
- ఆదేశాలు రాలేదంటున్న అధికారుల మాటలతో గందరగోళంలో తల్లులు
- జగన్ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా అమ్మ ఒడి
- నియోజకవర్గంలో రూ. 172.74 కోట్లు
- అప్పటి జగన్ పాలనపై నేడు ప్రశంసలు కురిపిస్తున్న ప్రజానీకం



జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి ప్రారంభోత్సవానికి భారీగా హాజరైన విద్యార్థులు (ఫైల్)

తణుకు అర్బన్: విద్యారంగంలో ఎంతో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి పేద, దిగువ మధ్య తరగతి వర్గాల పిల్లలు కూడా విద్యపట్ల మక్కువ చూపించిన అమ్మ ఒడి నాటి జగన్ ప్రభుత్వ హయాంలో ఎంతో కీర్తి సాధించింది. ఆ పథకం ద్వారా తల్లుల బ్యాంకు ఖాతాల్లో వేసిన రూ. 15వేలు లబ్ధితో ఎంతో మంది పేదవర్గాలు బడిబాట పట్టి ఉన్నత చదువుల వైపు మళ్లారు. నేటి కూటమి ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడిని తల్లికి వందనం పేరుతో అమలు చేస్తామని కూటమి నేతలు విపరీతంగా ప్రచారం చేసుకోవడమే కాకుండా సోషల్ మీడియాలో సైతం వైరల్ చేశారు. అయితే సూపర్ సిక్స్ పేరుతో అమలు చేస్తామన్న తల్లికి వందనం నేటి కూటమి ప్రభుత్వం ఏడాది గడిచి పోయినా అమలుకు నోచుకోకపోవడంతో పేదల చదువులు ఆయా కుటుంబాలకు గుదిబండగా మారాయి. నీకు పదిహేనువేలు, నీకు పదిహేనువేలు అని, ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ పదిహేనువేలు అని ముమ్మరంగా ప్రచారం చేసుకుని తీరా ప్రభుత్వం ఏర్పడినా కూడా అమలు చేయకుండా ఏడాది గడిపేయడంతో తల్లిదండ్రులు కూటమి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో ఈనెల 12వ తేదీన తల్లికి వందనం అమలు చేస్తున్నారంటూ సోషల్ మీడియాలో సైతం హడావుడి చేస్తుండడంతో తల్లికి వందనం లబ్ధి అందుతుందేమోనని లబ్ధిదారులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

గందరగోళంగా తల్లికి వందనం

జూన్ 12న తల్లికి వందనం విడుదల అని సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నప్పటికీ ఈ ఏడాది విద్యాసంవత్సరం కూడా ఈనెల 12 నుంచే ప్రారంభిస్తున్నప్పటికీ ఇప్పటికీ స్థానిక సచివాలయాలకు ఎటువంటి ఉత్తర్వులు జారీకాకపోవడంతో లబ్ధిదారులు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ తల్లికి వందనం ఇస్తారా అంటూ కాళ్లరిగేలా తిరుగుతున్నామని వాపోతున్నారు. అసలు ఈనెల 12న ఇస్తున్నారా, ఇస్తే మా నుంచి ఎటువంటి వివరాలు తీసుకోలేదంటూ తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇస్తారా.. ఆ లిస్టులో మేమున్నామా.. అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సచివాలయాలకు వెళ్తుంటే మాకు ఎటువంటి సమాచారం లేదంటూ సెక్రటరీలు చెబుతున్నారని వాపోతున్నారు.

దేదీప్యమానంగా అమ్మ ఒడి

2019- 24 మధ్య కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయంలో అమ్మ ఒడి ద్వారా రూ. 15వేలు లబ్ధిని నేరుగా తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేసేవారు. ఎంతో పారదర్శకంగా అర్హులైతే చాలు ఎవరి సిఫార్సులు అవసరం లేకుండా కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా పూర్తిస్థాయిలో అమలు చేసి శభాష్ అనిపించుకున్నారు. చెప్పిన ప్రకారం అదేరోజు బటన్ నొక్కి లబ్ధిని బ్యాంకు ఖాతాల్లో జమచేసే తీరును ప్రజానీకం కూడా ప్రశంసించేవారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిపోయినా ఇంతవరకు ఏ ఒక్క బటన్ కూడా నొక్కకపోగా సంపద సృష్టిపై దృష్టిపెట్టామంటూ గొప్పలు చెప్పుకుంటున్న వైనాన్ని ప్రజానీకం దుమ్మెత్తిపోస్తున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో తణుకు నియోజకవర్గంలోని తణుకు పట్టణం, తణుకు, అత్తిలి, ఇరగవరం మండలాల్లో జగనన్న అమ్మ ఒడిని 25,743 మందికిగాను 172.74 కోట్లు నిధులను తల్లులు ఖాతాలకు జమచేశారు.

పిల్లలు చక్కని విద్యనభ్యసించారు



జగనన్న అమ్మ ఒడి పథకం పేదింట విద్యావకాశాలను పెంపొందించింది. ఈ పథకంలో భాగంగా జగన్ ప్రభుత్వం అందజేసిన సహకారంతో పేద, దిగువ మధ్యతరగతి పిల్లలు బడిబాట పట్టి చక్కని విద్యను అభ్యసించారు. రూ. 15వేలను తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేసి సంక్షేమంలో ఒక మంచి పథకంగా గుర్తింపు పొందారు. ఆనాటి పేదింటి చదువులు నేడు ఉన్నత విద్యను అభ్యసించే దిశగా సాగుతున్నాయి.

– మారిశెట్టి శేషగిరి, వైఎస్సార్‌సీపీ తణుకు పట్టణ అధ్యక్షుడు

పథకం కోసం ఎదురుచూపులు



జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అమ్మ ఒడి పథకాన్ని కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో అమలు చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. పథకానికి ఏ పేరు పెట్టుకున్నా ఇబ్బంది లేదని తల్లికి వందనం పేరుతో రూ. 15వేలు తమ బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తల్లులు ఎదురుచూపులు చూస్తున్నారు. పథకం ఇవ్వకుండానే ఒక ఏడాది విద్యాసంవత్సరం పూర్తయిపోయింది. ఈ ఏడాదైనా ఇస్తారేమోనని ప్రజలు ఆశగా ఎదురుచూపులు చూస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం హామీని అమలు చేస్తే పేదింటి చదువుకు భరోసా కలుగుతుంది.

– పైబోయిన సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ అత్తిలి మండల అధ్యక్షుడు

'తల్లికి వందనం' ఇవ్వాలి



తల్లికి వందనం పథకం ద్వారా ఎంతమంది పిల్లలుంటే అందరికీ రూ. 15వేలు ఇస్తామన్న పథకం ఈ విద్యాసంవత్సరమైనా అమలు చేస్తే పేదల చదువుకు ఆసరాగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా పథకం అమలు చేయకపోవడంతో తమ బిడ్డల చదువులకు తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తల్లికి వందనం అమలుచేస్తే ఫీజులు, ఇతర ఖర్చులకు ఆర్థికంగా అండగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు.

– కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, వైఎస్సార్ సీపీ ఇరగవరం మండల అధ్యక్షుడు

ప్రశాంతంగా మెగా డీఎస్సీ పరీక్ష



వాసవీలో మెగా డీఎస్సీకి హాజరైన విద్యార్థులు

తాడేపల్లిగూడెం: సోమవారం వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో మెగా డీఎస్సీ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఉదయం జరిగిన పరీక్షకు 150 మందికి 143 మంది, సాయంత్రం జరిగిన పరీక్షకు 169కి మందికి 154 మంది హాజరయ్యారు. ప్రిన్సిపాల్ రత్నాకరరావు పర్యవేక్షించారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

పెనుగొండ: నర్సాపురం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధికి నిధులు మంజూరు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందంజ వేయించాలని పెనుగొండ మండల బీజేపీ అధ్యక్షుడు దొడ్డిపట్ల నాగూరు అన్నారు. సోమవారం కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మను మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. ఏడాది కాలంగా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రోడ్లు, డయాలసిస్ సెంటర్లు, విశాఖ ఉక్కుకు ప్యాకేజీ తీసుకురావడంలో ఎంతో కృషి చేశారని కొనియాడారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు.

పౌష్టికాహారం పంపిణీ

పాలకొల్లు సెంట్రల్: కష్టాల్లో ఉన్న వారికి దాతలు అందించే సహకారం మరువలేనిదని మానవతా జిల్లా ఆత్మీయ కమిటీ డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని కొత్తపేట ఆర్బన్ హెల్త్ కేర్ సెంటర్‌లో హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడేళ్లుగా దాతల సహకారంతో హెచ్ఐవీ బాధితులకు ప్రతి నెలా పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. దాత డి.నాగమల్లేశ్వరరావు పౌష్టికాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా దాతను సత్కరించారు.

యోగా సర్వరోగ నివారిణి



పోలీస్ ఐలాండ్ వద్ద మానవహారం



పట్టణంలో యోగాంధ్ర ర్యాలీ

తాడేపల్లిగూడెం రూరల్: యోగా సాధన చేయడం ద్వారా సర్వరోగాలు నయమవుతాయని జగన్నాథపురం సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రిక మాట్లాడుతూ నిత్యం ఉదయం, సాయంత్రం ఒక గంట పాటు యోగా చేయాలని సూచించారు. తద్వారా ఏకాగ్రత, మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. బీపీ, సుగర్, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు యోగా సాధన ద్వారా నయమైన సంఘటనలు ఉన్నాయన్నారు. ఆరోగ్యవంతమైన రాష్ట్ర సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఎంపీడీవో ఎం.విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస చంద్రరాజు, కూటమి నాయకులు ఉండ్రాజవరపు రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే కొమ్ముగూడెం గ్రామంలో సర్పంచ్ తాడేపల్లి బేబి ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ జరిగింది. పంచాయతీ కార్యదర్శి వి.వాణి, గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జగన్నాథపురం గ్రామంలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ యోగా తప్పక చేయాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): విద్యార్థి దశనుంచి పెద్దలవరకు ప్రతిఒక్కరూ యోగా తప్పక చేయాలని మునిసిపల్ కమీషనర్ ఏసుబాబు అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు సోమవారం ఉదయం 7 గంటలకు యోగాంధ్ర ర్యాలీని పురపాలక సంఘం నుంచి ప్రారంభించారు. ఎన్టీఆర్ జంక్షన్ మీదుగా పోలీస్ ఐలాండ్ చేరింది. మానవహారం ఏర్పాటు చేశారు. యోగా ఉపయోగాలు, యోగావల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మునిసిపల్ ఇంజనీర్ వెంకట రమణ, మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.రాజు, మేనేజర్ రవి సుధాకర్, సచివాలయం సెక్రటరీలు, అధికారులు, ఆఫీస్‌స్టాఫ్, యోగా ట్రైనర్స్, మెప్మా సిబ్బంది, ఆర్‌పీలు పాల్గొన్నారు.

మా గ్రామాన్ని మున్సిపాల్టీలో కలపొద్దు!

తాడేపల్లిగూడెం రూరల్: తమ గ్రామాన్ని మున్సిపాల్టీలో కలపొద్దంటూ పడాల గ్రామస్తులు వేడుకుంటున్నారు. సోమవారం ఆ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు పరిశీలించి, శ్రామికుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా ఉపాధి పనులు లేవని, తమ గ్రామాన్ని మున్సిపాల్టీలో కలపొద్దంటూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు మాట్లాడుతూ పట్టణానికి దగ్గరగా ఉండటంతో పాటు వ్యవసాయ శ్రామికులు ఎక్కువగా ఉన్న గ్రామమని పేర్కొన్నారు. మున్సిపాల్టీలో విలీనం చేయడం వల్ల శ్రామికులకు పెనుభారాలు పడతాయన్నారు. పడాలను గ్రామంగానే కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. కే.ప్రశాంతి, పి.ప్రవంతి, చంద్రరావు, కీర్తి ప్రసాద్, కొండలరావు, చీపుర్ల అన్నపూర్ణ, బొట్టా దానయ్య, దాసరి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పడాల గ్రామంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు

నేడు మీనవిల్లూరులో కంటి వైద్యపరీక్షలు

పెంటపాడు: మండలంలోని మీనవిల్లూరులో రామకృష్ణ సేవాట్రస్టు ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు ట్రస్టు వ్యవస్థాపకులు పాస్టర్ డీఆర్కే మోజెస్ (డీవీ కృష్ణ) ఒక ప్రకటనలో తెలిపారు. నిడదవోలు రాజేశ్వరి, రామకృష్ణ లయన్స్ కంటి వైద్యులు పరీక్షలు చేస్తారన్నారు. కంటిలోపాలు ఉన్నవారిని గుర్తించడంతో పాటు, అవసరమైనవారికి శస్త్రచికిత్సలు చేస్తారన్నారు. ఈ సేవకార్యక్రమాలు ప్రతి నెలా రెండవ మంగళవారం నిరాటంకంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పరిసర సుగర్, బీపీ ఉన్న ప్రతి ఒక్కరూ కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ముందస్తు జాగ్రత్తలు పాటించాలి

తణుకు అర్బన్: వ్యాధులకు భయపడడం కంటే ముందస్తు జాగ్రత్తలు పాటించడం సరైన విధానమని సబ్ యూనిట్ ఆఫీసర్ జి.వెంకటేశ్వరరావు అన్నారు. తణుకు మునిసిపాలిటీ పరిధిలోని సజ్జాపురం మల్లికాసుల ఏరియాలో సోమవారం జాతీయ మలేరియా మాసోత్సవం – జూన్ 2025 కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత పాటించడం, ఇంటి పరిసరాల్లో అనవసరం లేని నీటి నిల్వలు లేకుండా చేసుకునే డ్రైడే పాటించడం, ఇంటి లోనికి దోమలు చొరబడకుండా కిటికీలకు మెష్ ఏర్పాటు చేసుకోవడం నివారణ మార్గాలని స్పష్టం చేశారు. గుమ్మాల కిటికీల తలుపులు మూసి ఉంచి దోమల చొరబాటును అరికట్టాలని, శరీరం మొత్తం కప్పి ఉంచేలా దుస్తులు ధరించడంతోపాటు దోమ తెరలు వాడడం, దోమల నిర్మూలనా లేపనములు వాడాలని సూచించారు. చలి వణుకుతో కూడిన జ్వరం వచ్చినవారు, గడచిన 14 రోజులు క్రిందట మలేరియా ప్రభావిత ప్రాంతాలకు సందర్శించి ఉంటే సమీపంలోని వైద్యులను సంప్రదించి ఆ వివరాలు వైద్యులకు తెలియజేయాలని కోరారు. అనంతరం మలేరియా నివారణపై అవగాహన కల్పించే కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్‌వైజర్ కె.సత్యనారాయణ, వార్డు హెల్త్ సెక్రెటరీలు బి.వెంకటరమణ, కె.అనూష సువర్ణ, ఆశ కార్యకర్తలు కె.ఎస్.కె. మహాలక్ష్మి, ఎస్.కుమారి పాల్గొన్నారు.



కరపత్రాలు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

భీమవరం: కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మాజీ కౌన్సిలర్లు ఎంఏ నౌషాద్, మాగాపు ప్రసాద్ కోరారు. సోమవారం మౌలానా అబుల్ కలాం ఆజాద్ మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్ఎం షేక్ బాబాజీ సాహెబ్ ఆధ్వర్యంలో పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మోడల్ స్కూళ్లలో కార్పొరేట్ స్థాయిలో అన్ని సౌకర్యాలతోపాటు ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్తిగా ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన ఉంటుందన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంతోపాటు ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్, దుస్తులు వంటివి అందిస్తారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అహ్మద్ ఆలీషా, మహమ్మద్ కాజా, యర్రంశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న దృశ్యం

గర్భిణులకు వైద్యపరీక్షలు తప్పనిసరి

పాలకోడేరు: గర్భిణులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పాలకోడేరు మండల ప్రాథమిక వైద్యాధికారి సీహెచ్ రంగనాయుడు అన్నారు. ప్రతి నెలా 9న నిర్వహించే ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం సుమారు 50 మంది గర్భిణులకు రక్త పరీక్షలు చేయించి, మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు అత్యధిక పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు ముఖ్యంగా ఆకుకూరలు, పీచు, ఐరన్ శాతం ఎక్కువగా ఉండే కాయగూరలు, పండ్లు తీసుకోవడమే కాకుండా శరీరానికి తగిన వ్యాయామం కూడా చేస్తే సాధారణ ప్రసవం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.

పొంచి ఉన్న వ్యాధుల ముప్పు





సంతమార్కెట్ కూరగాయలు, పండ్లు, ఉల్లి, అరటిగెలలు అమ్మే మార్కెట్‌లో వ్యర్థాలు, పూడిక తీయ్యని డ్రైయినేజీ వ్యవస్థ, రోడ్లపై అపరిశుభ్ర పరిస్థితులు

- విజృంభిస్తున్న దోమలు
- మచ్చుకైనా కానరాని స్వచ్ఛభారత్

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఓ వైపు వ్యర్థాలు, మరోవైపు పారిశుద్ధ్య లోపాలు.. వెరసి మూకుమ్మడిగా ప్రజలపై వ్యాధులు పంజా విసిరే ప్రమాదముందని స్పష్టం చేస్తున్నారు. ఈ సమయంలో పారిశుద్ధ్య నిర్వహణకు పెద్దపీట వేయకుంటే ప్రజారోగ్య పరిరక్షణ గాడి తప్పుతుందని సూచిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర పేరిటకూడా హడావుడి చేస్తున్న యంత్రాంగానికి బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లో పేరుకుపోతున్న చెత్త కుప్పలు కనిపించకపోవడం దారుణమనే చెప్పాలి. మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో సిబ్బంది అలసత్వం వహిస్తున్నారు. బ్రహ్మానందమార్కెట్‌లో అపారిశుద్ధ్యం నెలకొంది. పట్టించుకునేవారే కరవయ్యారు. గతంలో ఆదివారం తరువాత రోజు సంత మార్కెట్‌లో చెత్త చెదారాలను పురపాలక సంఘం ఆధ్వర్యంలో తొలగించేవారు. కొంత కాలం నుంచి ఈ ప్రక్రియ నిర్వహించకపోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోతుంది. ముఖ్యంగా పండ్ల మార్కెట్‌లో గత నెల కాలంగా అక్కడ పేరుకున్న వ్యర్థాలను తీసేందుకు ఎవరూ రావడం లేదని వ్యాపారులు అంటున్నారు. మామిడికాయ సీజన్ కావడంతో చెడిపోయిన, కుళ్లిపోయిన వ్యర్థాలను వ్యాపారులు వారివారి పరిసరాలలో ఉంచడంతో ఈగలు వాలుతున్నాయి. దుర్గంధం వెదజల్లుతున్నాయి. బయట ఉంచిన ఉల్లిపాయలు బస్తాలు సైతం అపరిశుభ్రంగా కానవస్తున్నాయి. అపారిశుద్ధ్య పరిస్థితులు ఉండటంతో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని అక్కడకు వచ్చే స్థానికులు, వినియోగదారులు వాపోతున్నారు. పారిశుద్ధ్య కార్మికులు ప్రధాన రోడ్లు వెంబడి ఉన్న చెత్త చెదారాలను మాత్రమే తీస్తున్నారని, మార్కెట్‌లోకి అసలు రావడం లేదని అక్కడ వారు వాపోతున్నారు. మార్కెట్‌లోని డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా పూడుకుపోయిందని, వర్షకాలంలో ఇబ్బందులు తప్పడం లేదని, తక్షణమే డ్రెయినేజీ వ్యవస్థను ప్రక్షాళన చేయాలని అంటున్నారు. వ్యాపారాలకు అడ్డంకిగా మట్టి దిబ్బలు, అస్తవ్యస్థ పరిస్థితులు కానవస్తున్నాయి. బైపాస్ మార్గం ప్రారంభంలో రహదారి ప్రక్కనే వ్యర్థాలను పారేస్తున్నారు. తీసే నాథుడు లేరని ప్రజలు వాపోతున్నారు. పురపాలక సంఘం సంబంధిత అధికారులు తక్షణమే అపారిశుద్ధ్య పరిస్థితులను తొలగించాలని అన్ని వర్గాలు వారు కోరుతున్నారు.

అపారిశుద్ధ్య పరిస్థితులను తొలగించండి



గత నెల రోజులుగా మార్కెట్‌లో ఎక్కడ చూసిన దుర్గంధం వెదజల్లుతుంది. మామిడి సీజన్ కావడంతో ఈగలు ముసురుతున్నాయి. వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున, కొనుగోలుదారులు సైతం మార్కెట్‌లోకి వచ్చేందుకు జంకుతున్నారు. అపారిశుద్ధ్య పరిస్థితులను తొలగించాలి.

– కె.సత్యనారాయణ, జట్టు కార్మిక మేస్త్రి, మార్కెట్

కళావేదిక నిర్మాణానికి భూమి పూజ

ఆకివీడు: కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో రూ.100 కోట్లతో దేశంలో ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కెనరా బ్యాంక్ ఎండీ, సీఈఓ వెల్లడించారు. నందమూరి తారక రామ కళావేదిక నిర్మాణానికి ఆయన ఉప సభాపతి కె.రఘురామ కష్ణంరాజు, కలెక్టర్ నాగరాణితో కలిసి భూమి పూజ చేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం తణుకు
90102 23729
90100 68395
90100 51493
Office mail : tpgadvt@gmail.com